# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

పత్రికా ప్రకటన

మార్చి 14, 2022

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ సభ్యుడు**
**కామ్రేడ్ కంచన్‌దా (అరుణ్‌కుమార్ భట్టాచార్జీ) అరెస్టును ఖండించండి!**
**ఆయన విడుదల కోసం పోరాడండి!**

అస్సాం రాష్ట్రం ఉదర్‌బంద్ ప్రాంతంలో ఒక టీ తోటలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ కంచన్‌దా (అరుణ్‌కుమార్ భట్టాచార్జీ)ని అరెస్టు చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ ఖండిస్తున్నది. ఆయనతో పాటుగా కామ్రేడ్ ఆకాశ్ ఉరాంగ్ (రాహుల్, కాజల్)ను కూడా అరెస్టు చేసారు. ఈ అరెస్టును ఖండించవలసిందిగా కేంద్ర కమిటీ ప్రజాస్వామికవాదులు, పౌర హక్కుల సంఘాలు, ప్రజలకు పిలుపునిస్తున్నది.



పార్టీ సీనియర్ కామ్రేడ్ కామ్రేడ్ కంచన్‌దా 2004లో మునుపటి ఎంసీసీఐ, భాకపా (మాలె) (పీపుల్స్‌వార్) పార్టీలు విలీనమైన సందర్భంలో కేంద్ర కమిటీలోకి ఎన్నికయ్యారు. 2007లో జరిగిన పార్టీ ఐక్యతా కాంగ్రెస్-తొమ్మిదో కాంగ్రెస్‌లో కామ్రేడ్ కంచన్‌దా తిరిగి సీసీలోకి ఎన్నికయ్యారు. ఆయన సుదీర్ఘ కాలం పాటు బిహార్-జార్ఖండ్ స్పెషల్ ఏరియాలో కార్మికులలో పని చేసారు. అరెస్టు అయ్యే నాటికి పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలలో పార్టీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 72 సంవత్సరాల వయసులో పార్టీ ఇచ్చిన బాధ్యతలను నెరవేర్చేందుకు ఆయన చురుకుగా పని చేస్తూ ఉన్నారు.

పార్టీ, పీఎల్‌జీఏ, విప్లవోద్యమాలను తుడిచివేయడానికి భారత ప్రభుత్వం సమాధాన్-ప్రహార్ ఫాసిస్టు సైనిక దాడిని అమలు చేస్తున్నది. నాయకత్వంపై జరుగుతున్న ఎడతెగని దాడులలో ఈ అరెస్టు ఒక భాగం. జరుగుతున్న దాడిని వ్యతిరేకించవలసిందిగాను, కామ్రేడ్ కంచన్‌దా విడుదల కోసం, దేశంలో యావత్తు రాజకీయ ఖైదీల విడుదల కోసం పోరాడవలసిందిగానూ కేంద్ర కమిటీ విప్లవ, ప్రజాస్వామిక, పౌరహక్కుల సంఘాలకు పిలుపునిస్తున్నది. వయసు రీత్యా ఆయనకు ఉన్న అనారోగ్య సమస్యలకు సరైన వైద్యం అందించమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవలసిందిగా కోరుతున్నది

Abhay

**అభయ్**
**అధికార ప్రతినిధి**
**కేంద్ర కమిటీ**
**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**